శ్రీరస్తు

శ్రీ ఆంజనేయాయనమః

శ్రీ పొట్టా కామరాజాంబ స్వర్గావరోహణము,

చ॥ అతులితభాగ్యభోగ్యముల • నంది
యిహంబునఁ బతిపుత్రి సం
తతులనుపొంది • సాధ్వియని ధన్యత
గాంచి, మానంబు నందుచుఁ బా
ర్వతినిభజించి • ప్రాణవిభు పాదము
లర్చనఁ జేసి కామరా

జతివలమిన్న చేర • దివికక్కటు |
భూస్థలిఁ గీర్తి వించుచుఁడా.
సీ॥ నీవొడఁగడుఁ ప్రేమ • సింపిపాలఁగు భర్త
నక్కటా ! శోకాబ్ధి నందుముంచి
"అక్కరో? మాయమ్మ • "యోః విల్చు సుతులఁడ
గలిసన్నైనట్టి దుఃఖంబులెంచి
నిన్నుఁ బాయ గలేని • నీముద్దుకూఁతును
భర్తయడ్డాలలో పలచుడించి
శ్రితజనంబుల బంధు • తతిసేవకాళిని
నౌయ్యనభర్తకు నొప్పగించి
గీ॥ అలరు సంపదల స్థిర • మనుచునెంచి
స్వర్గమునుఁ జేరు మార్గము • సంగ్రహించి
కామరాజాంబ ! సీకీర్తి - భూమినుంచి
చానిపోయితివమ్మ మా • యాసఁదుంచి
సీ॥ ఆశ్వీజమున సేల • నతిగితివలస్వర్గ
పురముఁ జూడఁ గఁగడు త్వరితగతిని

శివుని మాపూజలు • సేయఁగాఁగార్తీక
మాసమువచ్చెనో మాతయిపుడు
లక్షబిల్వదళంబు లనుఁ - గూర్చిపతికిచ్చు
వారలేరున్నఁగాన రారుచూడ
నీవులేకనుదీక్ష • నిలిచిపోవ్రతచేత
విప్రసంతర్పణ వెనకఁబడియె
గీ॥ నీలకంఠార్చనంబులు • నెగడవాయె
రామపట్టాభిషేకము • రద్దువడియె
మంచిరోజులు చెడ్డగా • మారిపోయె
కామరాజాంబ నీపిల్ల • కష్టమాయె.
సీ॥ కొడుకులుఁగోడండ్రు • గునిసియాడెడువేడ్క
జూడక నేఁగిన సుదతివీవ
కూతునకుఁబెండ్లి • ఖ్యాతిగానొనరించు
వేడ్కఁజూడకముందె వెడలినావ
పంచప్రాణములు • నీపైనిపెట్టుకయున్న
భర్తనింతటితోనె బాసినావ

"కోడలాయంచునన్ • గూరిమిన్నైజీత
నస్త్ర గారినిం బాపి యఱిగినావ
సీ॥ కవివరేణ్యుల కలములు • గాల్చినావ
శ్రితుల బంధుల కేడ్వంగఁ జేసినావ
గర్వుగంబున నిలువకఁ • గదలినావ
నామగానంబు విమ్మికఁ గాంచరావ
మ॥ పతియే దైవము ప్రాణమంచు • తనసద్
భావంబునన్ నిల్పి సం
తతముఁ బూజల్ సల్పు చుండి • పరమా
దార్శ్యంబు వాటిల్లినా
శ్రితులన్ బుత్రుల బంధువర్గముల • సుశ్రీ
యంబునన్ బ్రోచినా
యాతివారత్నము కామరాజు • జనెనమ్మ
య్యా నభోవీధి కిన్
గీ॥ పోలిశెట్టి కులమ్మున బుట్టినావు
లలిత పొట్టాన్వయంబున మెలగినావు

పరిధిత యుప్పలరాజుచే పట్టినావు
కామరాజాంబ సద్గతి గాంచినావు
గీ॥ అంత్య దశనుద్భవించిన యనుంగు సుతుడు
దీనికి జననిపై మదిలోన దిగులు నొంది
యా తనిపిల్పనాడు బాలక సతిరయమున
కామరాజాంబ సద్గతి గాంచినావు
ఉ॥ దంబు సేయుంగ వల్లిటికి • తర్కము
సేయుచు [illegible] వాడనే
రంబులు చెం[illegible]పురి • రవ్వను
శబ్దము[illegible] జేసినీ
మంబున సంచరించెదవు • మాన్యత మీరంగ
నింక కామరా
జాంబ సుఖంబు చెందు • మల స్వర్గ
పురంబు ననెల్ల కాలము ॥
సీ॥ పతిమాట కెదురాడ • కతిమార్ద వైయుంట
కామరాజాంబ నీ నేమమకట

పరగృహంబులకేగ • బాడికాదనుమంట
కామరాజాంబనీ నీమమకల
తలవాకిటకు వచ్చి • నిలువబోవక నుంట
కామరాజాంబనీ నీమమకల
పేదసాధులనెల్ల • ప్రియమా వంబ్రోచుట
కామరాజాంబనీ నీమమకల
సీ॥ యింట మెలగెను మాబోంట్లు • కెన్నడైన
గానరాకను మెలగెను • కాంతనీవ
సత్కరించుదురిలు నిన్నిల • సాధ్వవనర
కామరాజాంబ సద్గతి • గాంచినావ
గీ॥ పసపు కుంకుమతో చావు • ప్రాప్తమగుట
సాధ్వనుటకు ధరణిని • సాక్ష్యమయ్యె
ఘన సుపుత్రుల ప్రత్రిని • గంటినిన్ను
కామరాజాంబ సద్గతి • గాంచినావు
ఉ॥ నాకము జేమనీ యొవక • నాథుని
కెంతటివేసు యున్నదో

గాకయుద్ధా విధిన్నడపె • గాదగు
పైతృక కర్మలన్ని యీ
లోకములోన • కొందరతి
లుబ్ధకసగతి జేయ నేర్తురే
శోకమూలోన డంచుకొని • శో
భిలునప్పుల రాజు భక్తితో

సీ॥ కలముపట్టితిగాని • కన్నీరునించుచు
వ్రాసితినమ్మ యీపద్యములను
నీపుస్వర్గము జేరు • నిజమైనసత్కథ
నాచరిత్రలోకార్య మవనినంత
నీచరిత్రమెంతయు • నేనుదిన్నరుణాంబు
దీర్ఘగనెంచి వితి కనేడ్చి
దుఃఖము మాన్పింప • దోచికల్పించుట
గానిశోకము నాప రానిదయ్యె

ఆ॥ సూరిదాసునకే యింత • శోకమైన
భర్తయును నీదు సంతతి • బంధుజనులు

దుఃఖమోహపు మార్గము • నోచదయ్యె
కామరాజాంబ స్వర్గము • గాంచినావ.
సీ॥ గోదానతిలదాన • భూదానములనిచ్చి
కామరాజాంబ సద్గతిని జేర
వరజలకుంభసద్ • వస్త్రదానములిచ్చి
కామరాజాంబ సద్గతిని జేర
పాదుకలవణఛ • త్రాదిదానములిచ్చి
కామరాజాంబ సద్గతిని జేర
బంధుజనాళికిన్ • బరగ విందులొసగి
కామరాజాంబ సద్గతిని జేర
గీ॥ నట్టి యప్పలరాజేంద్రు • సతినిసుతుల
కామరాజాంబ రక్షించు • గాతమహిని
ఆయురారోగ్య సంపద • లలరునటుల
సూరిదాస కవీంద్రుడు • గోరెనిటుల
సర్వం సంపూర్ణము—మంగళం మహా.

ఇట్లు అభినవత్యాగరాజాఖ్యుండగు సోమయాజుల
సూరిదాసకవి, విజయనగరము.


A. P. Works,